
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జూన్ 2014



**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్**

# కార్యమును వేగవంతం చేయుట

పునఃస్థాపించబడిన సంఘము 100 స్టేకులు కలిగియుండుటకు ముందు దాని వయస్సు 98 సంవత్సరాలని మీరు గుర్తించారా? కాని 30 సంవత్సరాలకంటే తక్కువ సమయం తరువాత, సంఘము దాని రెండవ 100 స్టేకులను స్థాపించింది. మరియు కేవలం ఎనిమిది సంవత్సరాల తరువాత, సంఘము 300 కంటే ఎక్కువ స్టేకులను కలిగియున్నది. నేడు మనం 3,000 కంటే ఎక్కువ స్టేకుల బలాన్ని కలిగియున్నాము.

ఈ అభివృద్ధి వేగవంతముగా ఎందుకు జరుగుతుంది? అది మనం బాగా తెలిసినవారమగుట వలనా? అది మనం మనోహరమైన ప్రార్థనమందిరాలను కలిగియుండుట వలనా?

ఈ సంగతులు ముఖ్యమైనవే కాని నేడు సంఘము అభివృద్ధి చెందడానికి కారణం అది ఆవిధంగా జరుగుతుందని ప్రభువు సూచించడం. సిద్ధాంతము మరియు నిబంధనలలో ఆయన ఇలా చెప్పారు, "ఇదిగో, అనుకూల సమయంలో నేను నా కార్యమును వేగవంతం చేయుదును."[1]

మన పరలోక తండ్రికి ఆత్మీయ పిల్లలమైన మనము, ఈ గొప్ప కార్యమును వేగవంతము చేయుటలో పాల్గొనునట్లు ఈ సమయంలో భూమిపైకి పంపబడ్డాము.

ఆయన కార్యము మర్త్యత్వమునకు మాత్రమే పరిమితమైయుంటుందని నాకు తెలిసినంతవరకు ప్రభువు ఎన్నడు చెప్పలేదు. కాని, ఆయన కార్యము నిత్యత్వమునకు వ్యాపించియుంటుంది. ఆత్మల ప్రపంచములో ఆయన తన కార్యమును వేగవంతము చేయుచున్నారని నేను నమ్ముచున్నాను. ప్రభువు అక్కడున్న తన సేవకుల ద్వారా సువార్తను పొందుటకు అనేక ఆత్మలను సిద్ధపరుస్తున్నారని నేను నమ్ముచున్నాను. మనం చేయవలసిందేమిటంటే మరణించిన మనవారిని వెదకి, తెరకు అవతల ఉన్నవారికి మనము కలిగియున్న అవకాశములనే కలిగించే పరిశుద్ధ విధులను నిర్వర్తించుట.

ఆత్మల ప్రపంచంలో ఉన్న ప్రతి కడవరి-దిన పరిశుద్ధుడు తీరిక లేకుండా ఉన్నారని అధ్యక్షులు బ్రిగం యంగ్ చెప్పారు (1801–77). "వారక్కడ ఏమిచేస్తున్నారు? వారు ప్రకటిస్తున్నారు, అన్నివేళలా వారు ప్రకటిస్తున్నారు, ఇక్కడ మరియు ఇతర ప్రదేశాలలో దేవాలయాలు నిర్మించుటలో మన కార్యమును వారు వేగవంతము చేయుటకు మార్గాన్ని సిద్ధపరుస్తున్నారు."[2]

కుటుంబ చరిత్ర సులభమైనది కాదు. మీలో స్కాండినేవియానుండి వచ్చిన వారికి, మీ చికాకును నేను పంచుకొంటాను. ఉదాహరణకు, నా స్వీడను వంశ క్రమములో నా తాతగారి పేరు నెల్స్ మాన్‌సన్; ఆయన తండ్రిగారి పేరు మాన్‌సన్ కాదు కాని మాన్స్ ఓక్సన్. మాన్స్

తండ్రి పేరు ఓక్ పెడర్సన్, మరియు ఆయన తండ్రి పేరు పీటర్ మాన్సన్— సరిగ్గా మాన్సన్ అనే పేరుకు తిరిగి రావడం జరిగింది.

ప్రభువు నిన్ను, నన్ను కుటుంబ చరిత్ర బాగా చెయ్యాలని ఆశిస్తున్నారు. మన కార్యము బాగా చెయ్యాలంటే మనం మొదట చెయ్యవలసింది పరలోక తండ్రి యొక్క ఆత్మను మనతో కలిగియుండటం. మనకు తెలిసినంతవరకు మనం నీతిగా జీవిస్తే, మనం హృదయపూర్వకంగా, శ్రద్ధగా వెదికే దీవెనల నెరవేర్పుకు ఆయన మార్గాన్ని తెరుస్తారు.

మనం తప్పులు చెస్తాము, కాని మొదట మనం నేర్చుకొనువారము కాకుండా కుటుంబ చరిత్రలో మనమెవరము నిపుణులము కాము. కాబట్టి, మనం ఈ కార్యములో ప్రవేశించాలి, మరియు మనం కొంత కష్టతరమైన కార్యానికి సిద్ధపడాలి. ఇది సులభమైన పని కాదు, కాని ప్రభువు దీనిని నీపైన పెట్టియున్నారు మరియు నాపైన పెట్టియున్నారు.

మీరు కుటుంబ చరిత్ర కార్యమును వెంబడించినప్పుడు, మీరు అడ్డంకులను ఎదుర్కొనుటను కనుగొంటారు, మరియు మీకు మీరు, "ఇక నేను చేయగలిగింది ఏమి లేదు" అని చెప్పుకుంటారు. ఆ స్థితికి మీరు వచ్చినప్పుడు, మీరు మోకాళ్ళూని, మార్గాన్ని తెరవమని ప్రభువును అడగండి మరియు ఆయన మీకొరకు మార్గాన్ని తెరుస్తారు. ఇది సత్యమని నేను మీకు సాక్ష్యమిస్తున్నాను.

పరలోక తండ్రి నిన్ను, నన్ను ప్రేమించినట్లుగా ఆత్మల ప్రపంచంలోనున్న తన పిల్లలను ప్రేమిస్తున్నారు. మరణించిన మన వారిని రక్షించు కార్యము గురించి ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ ఇలా చెప్పారు, "మరియు ఇప్పుడు దేవుని యొక్క గొప్ప ఉద్దేశములు వాటి నెరవేర్పుకు వేగవంతమగుచుండగ, ప్రవక్తలు చెప్పిన సంగతులు నెరవేరుచుండగా, దేవుని రాజ్యము భూమిపైన స్థాపించబడి, సంగతుల యొక్క ప్రాచీన క్రమము పున:స్థాపించబడెను గనుక ప్రభువు ఈ బాధ్యతను, ఆధిక్యతను మనకు ప్రత్యక్షపరచెను."[3]

సువార్త పరిజ్ఞానము లేకుండా మరణించిన మన పూర్వీకుల గురించి అధ్యక్షులు జోసెఫ్ ఎఫ్. స్మిత్ (1838–1918) ఇలా ప్రకటించారు, "వారి తరపున మనం చేయు ప్రయత్నాల వలన వారి బానిస సంకెళ్ళు వారినుండి పడిపోవును, వారి చూట్టూనున్న అంధకారము తొలగిపోయి, వెలుగు వారిపైన ప్రకాశించును మరియు ఇక్కడ వారి పిల్లలచేత చేయబడిన కార్యము గురించి ఆత్మల ప్రపంచంలో వారు వింటారు మరియు ఈ బాధ్యతల నెరవేర్పులో మీతోపాటు వారు కూడ సంతోషిస్తారు."[4]

మరణమునకు మరియు ఆత్మల ప్రపంచమునకు వెళ్లకముందు యేసు క్రీస్తు యొక్క నామమును వినని మన పరలోక తండ్రి యొక్క ఆత్మీయ బిడ్డలు మిలియన్ల కొలది ఉన్నారు. కాని ఇప్పుడు వారు సువార్త బోధింపబడ్డారు మరియు మార్గంలో అడ్డు తొలగించుటకు మీరు నేను ఆవశ్యక పరిశోధన చేయు దినమును గూర్చి వేచియున్నారు తద్వారా తమంతట తాముగా జరుపుకోలేని కార్యమును మనం ప్రభువుయొక్క గృహానికి వెళ్ళి వారి కొరకు చేయగలము.

నా ప్రియ సహోదరీ, సహోదరులారా, ఈ సవాలును అంగీకరించి, స్పందించినప్పుడు ప్రభువు మనలను దీవిస్తారని నేను సాక్ష్యము చెప్పుచున్నాను.

---

**ఈ సందేశము నుండి బోధన**

మీ కుటుంబ చరిత్రనుండి ఇష్టమైన ఒక కథను ఆలోచించి ఈ కథను మీరు దర్శించు వారితో పంచుకోండి. మీరు దర్శించు వారు తమ కథలను చెప్పుటకు ప్రోత్సాహించుటకు ప్రథమ అధ్యక్షత్వ సందేశము (పేజి 6) యొక్క పిల్లల భాగంలోని ప్రశ్నలను ఉపయోగించవచ్చు. మన పూర్వీకుల తరపున దేవాలయ విధులను నిర్వర్తించు ప్రాముఖ్యతను చర్చించుచు సిద్ధాంతము మరియు నిబంధనలు 128:15 చదువుటను పరిగణించండి.

**వివరణలు**

1. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:73.
2. *Teachings of Presidents of the Church: Brigham Young* (1997), 280.
3. *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 409.
4. *Teachings of Presidents of the Church: JosephF. Smith* (1998), 247

## యువత

# విషయసూచిక చేయుటను నేను ఆనందించగలనా?

**ఎమ్మా అబ్రిల్ టొలెడో సిస్నెరోన్ చే**

50,000 పేర్లు విషయసూచిక చేయాలన్న మా స్టేకు లక్ష్యంలో నేను పాల్గొన్నాను. మొదట అది కష్టముగా ఉండెను. చాలా సార్లు నేను డౌన్‌లోడ్ చేసుకున్న బ్యాచ్ కష్టతరమైన చేతివ్రాతను కలిగియున్నది మరియు కొన్నిసార్లు దానిని తిరిగి ఇచ్చివేసి వేరొక దానిని డౌన్‌లోడ్ చేసుకోవాలనుకున్నాను. కాని ప్రతి ఒక్కరు ఆవిధంగా

ఆలోచిస్తే, ఆ బ్యాచ్‌లు చివరకు మిగిలిపోతాయని నేను గ్రహించాను. ఆత్మల ప్రపంచంలో అనేక వరుసలలో జనాలు వేచిచూస్తున్నారని నేను ఊహించగలిగాను, మరియు ఆ పేర్లను చదివే ప్రయత్నాన్ని కొనసాగించాలని నేను నిర్ణయించుకొన్నాను మరియు తప్పులేకుండా వాటిని చూసి వ్రాసాను.

ఆ జనుల యెడల ప్రేమను కలిగియుండుటను నేను నేర్చుకొన్నాను. వారికి ఖచ్చితంగా సహాయం కావాలని మరియు వారినుండి మనకు కూడ సహాయం కావాలని నేను నేర్చుకొన్నాను. పరలోక తండ్రి యొక్క పరిపూర్ణ ప్రణాళిక ప్రతిఒక్కరిని పరిగణలోనికి తీసుకొనునని నేను మరింతగా అర్థం చేసుకొన్నాను. ఆయన ఎన్నుకొనిన నాయకుల ప్రేరేపణను మరియు సూచనలను అనుసరించినప్పుడు, ఆయన కరుణను మరియు అనంత ప్రేమను చూస్తాము.

విషయసూచికను చేయుట నాకు ప్రీతికరమైన అనుభవముగా ఉండెను. కుటుంబ చరిత్ర గురించి నేను అనేక విషయాలను లక్ష్యపెట్టుట మరియు ప్రేమించుటను నేర్చుకొన్నాను. విషయసూచిక చేయుట అను అతి సాధారణమైన దానికి విధేయత చూపుట ద్వారా మన ప్రభువునుండి అమూల్యమైన బహుమతులను కూడ నేను పొందాను.

**రచయిత్రి వెరక్రూజ్, మెక్సికోలో నివసిస్తున్నారు.**

## పిల్లలు

# మీ కథలను తెలుసుకోండి

మీ తల్లిదండ్రులు మరియు వారి తల్లిదండ్రులు అనేక సాహసాలను చేసియున్నారు-వాటిలో కొన్ని మీకసలు తెలిసే ఉండవు! వారి కథలలో కొన్ని మీరు నవ్వుకొనేటట్లు చేస్తాయి, మరియు పరలోక తండ్రి యెడల మీకు విశ్వాసాన్ని కలిగియుండేలా అవి మీకు సహాయపడతాయి. కాని పెద్దలు కూడ కొన్నిసార్లు సిగ్గుపడతారు. వారి కథలలో ప్రియమైనవి కొన్నింటిని వారు జ్ఞాపకము చేసుకొనుటలో సహాయపడుటకు ఈ ప్రశ్నలను ఉపయోగించి, వారి సమాధానాలను వ్రాయండి లేదా బొమ్మలు గీయండి.

1. మీ సంతోషకరమైన మూడు స్మృతుల గురించి చెప్పండి.
2. మీకు అత్యంత ఇబ్బందికరమైన సందర్భం ఏది?
3. నేను జన్మించిన దినం గురించి చెప్పండి.
4. మీరు చిన్నప్పుడు ఏమి చెయ్యడానికి ఇష్టపడేవారు?
5. సువార్త యెడల మీ సాక్ష్యాన్ని మీరేవిధంగా పొందారు?

© 2014 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, June 2014* యొక్క అనువాదము.Telugu, 10866 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: పరిచర్యచేయుట

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశమును అధ్యయనము చేయుము మరియు మీరేది పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితము మరియు మిషనును గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయు వారిని దీవించును? అధిక సమాచారము కొరకు, reliefsociety.lds.org కు వెళ్ళండి.*

*రక్షకుని మిషను యొక్క దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల క్రమము యొక్క భాగము.*

మనం ఇతరులకు పరిచర్య చేసినప్పుడు, మనకొరకు మాదిరి చూపించిన యేసు క్రీస్తు యొక్క నిజమైన అనుచరులుగా మనము మారతాము. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ ఇలా చెప్పారు: "అవసరతలో ఉన్నవారితో మనం చుట్టుముట్టబడి ఉన్నాము . . . ఆయన పిల్లలకు సేవచేసి, లేవనెత్తుటకు ఆదేశాన్ని కలిగియుండి ఈ భూమిపైన మనం దేవుని హస్తములై ఉన్నాము."[1]

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలైన లిండా కే. బర్టన్ ఇలా బోధించారు: "దేవుని పిల్లలకు మనం సేవ చేసినప్పుడు సాధనతో మనలో ప్రతిఒక్కరు రక్షకునివలె మరింతగా మారగలరు. ఒకరికొకరం (సేవ) చేసుకొనుటకు మనకు సహాయపడుటకు, గుర్తుంచుకోవలసిందిగా నాలుగు మాటలను నేను సూచించాలనుకుంటున్నాను: 'మొదట గమనించి, తరువాత సేవ చెయ్యండి.' . . . ఆవిధంగా చేసిన యెడల, మనం నిబంధనలను పాటించిన వారమౌతాము, మరియు అధ్యక్షులు మాన్‌సన్ వలె మన సేవ మన శిష్యరికానికి నిదర్శనమౌతుంది."[2]

ఇతరులకు సేవ చేయడానికి అవకాశాలను గుర్తించాలని ప్రతి ఉదయము మనం ప్రార్థన చేయవచ్చు. "పరలోకపు తండ్రి మిమ్మల్ని నడిపిస్తారు మరియు దేవదూతలు మీకు సహాయపడతారు," అని యువతుల ప్రధాన అధ్యక్షురాలైన డేవిడ్. ఎల్. బెక్ చెప్పారు. "జీవితాలను దీవించడానికి, ప్రాణాలను కాపాడటానికి మీకు శక్తి ఇవ్వబడుతుంది."[3]

### *లేఖనముల నుండి*

మత్తయి 20:25-28; 1 నీఫై 11:27–28; 3 నీఫై 28;18

### *మన చరిత్రనుండి*

తోపుడుబళ్ళ అగ్రగాములు మైదానాలను ఇంకా దాటుచున్నారని, ప్రతి ఒక్కరు వారికొరకు వెంటనే సరుకులను సమకూర్చాలని 1856 అక్టోబర్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు బ్రిగం యంగ్ (1801–77) ప్రకటనచేసారు. స్త్రీలు "ఆ టాబర్నాకిల్‌లోనే వారి పరికిణీలను (పెద్ద దిగువ వస్త్రము), మేజోళ్ళను, వారు ఇవ్వగలిగినదంతా పెద్ద బళ్ళలో గుట్టలుగా పోసారు" అని లూసీ మెసెర్వ్ స్మిత్ వ్రాసారు.

కాపాడబడిన అగ్రగాములు సాల్ట్ లేక్ సిటీకి వచ్చుటకు మొదలు పెట్టగా, లూసీ ఇలా వ్రాసారు, "నా జీవితంలో నేను చేసిన పనులలో దేనిలోను అంత ఆనందాన్ని పొందలేదు, అటువంటి ఏకగ్రీవ భావన వ్యాపించింది. నేను కేవలం నిల్వగృహానికి వెళ్ళి నా అవసరతలను తెలియజేయవలసి ఉండెను; అది వస్త్రమైతే, వెలకట్టకుండా అది కొలవబడింది."[4]

ఇతరులకు పరిచర్యచేయుటను గురించి అధ్యక్షులు జార్జ్ ఆల్బర్ట్ స్మిత్ (1870–1951) ఇలా చెప్పారు: "మన నిత్య సంతోషము ఇతరులకు సహాయం చేయుటకు మనకు మనం సమర్పించుకొనే విధానమునకు అనుపాతములో ఉంటుంది."[5]

### *దీనిని పరిగణించండి*

**1.** ప్రభువు హస్తాలలో సాధనములుగా ఉండుటకు ప్రార్థన మనల్ని ఏవిధంగా నడిపిస్తుంది?

**2.** మన నిబంధనలను పాటించుటకు ఇతరులకు పరిచర్య చేయడం మనకు ఏవిధంగా సహాయపడగలదు?

**వివరణలు**


1. థామస్ ఎస్. మాన్‌సన్, "What Have I Done for Someone Today?" *Liahona*, నవం. 2009, 86.
2. లిండా కే. బర్టన్, "First Observe, Then Serve," నవం. 2012, 78, 80.
3. డేవిడ్ ఎల్. బెక్, "Your Sacred Duty to Minister," *Liahona*, మే 2013, 56
4. *Daughters in My Kingdom: The History and Work of Relief Society (2011)*, 36–37 లో లూసీ మెసెర్వ్ స్మిత్.
5. *Daughters in My Kingdom*, 77 లో జార్జ్ ఆల్బర్ట్ స్మిత్.



© 2014 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడినది.


ఆంగ్ల అనువాదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, June 2014* యొక్క అనువాదము. 10866 421.